## పశువుల్లో అధిక ఎంజైముల ఉత్పత్తికి

# కారియోలాక్ట్ దోహదం

**పాల దిగుబడి, వెన్న శాతం వృద్ధి శాస్త్రీయంగా నిర్ధారణ**

**బయోటెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ బీరం రవిచంద్ర**



కారియోలాక్ట్ పౌడర్ వినియోగించిన పశువులతో రైతు కుటుంబం, విశాఖ డెయిరీ ప్రతినిధులు

**అనకాపల్లి అగ్రికల్చర్/అచ్యుతాపురం, అక్టోబర్ 4:** ఆవులు, గేదెలతోపాటు ఇతర పశువులు తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎంజైములు ఎంతో అవసరమని, కానీ తగినంతగా ఎంజైములు ఉత్పత్తి కానప్పుడు పశువుల పోషక శక్తి తగ్గి, పాల ఉత్పత్తి వెన్న శాతం తక్కువగా వుంటాయని, వీటిని అధిగమించడానికి కారియోటికా బయోలాజికల్స్ సంస్థ తయారు చేసిన ఉత్పత్తులు ఎంతో దోహదం చేస్తాయని ప్రముఖ బయోటెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ బీరం రవిచంద్ర అన్నారు. అచ్యుతాపురం మండలం మెలిపాక జగన్నాథపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన పాడి రైతుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, పశువులు తీసుకునే ఆహారం అంతా సక్రమంగా జీర్ణమయ్యేలా చేయగలిగితే పాల ఉత్పత్తి, పాల వెన్న శాతం గణనీయంగా పెరుగుతాయన్న విషయాన్ని శాస్త్రీయంగా నిరూపించగలిగామని చెప్పారు. అయితే ఆహారం సక్రమంగా జీర్ణం కావడానికి అవసరమైనన్ని ఎంజైములు పశువుల్లో లేకపోతే, వాటిని కృత్రిమంగా తయారుచేసి పశువులకు అందిస్తే సత్ఫలితాలు కలుగుతాయని చెప్పారు. ఇందుకోసం కారియోటికా బయోలాజికల్ అనే సంస్థ నాలుగు సంవత్సరాలపాటు పరిశోధనలు నిర్వహించి, కారియోలాక్ట్ పేరిట ఎంజైముల మిశ్రమాన్ని తయారు చేసిందని వివరించారు. ఎంపిక చేసిన పశువులకు రోజూ పది గ్రాముల చొప్పున కారియోలాక్ట్‌ను నీటిలో కలిపి ఇస్తే పాల దిగుబడి, వెన్నశాతం పెరిగినట్టు నిర్ధారణ అయ్యిందని ఆయన చెప్పారు. ఇటువంటి పలు పరీక్షలు జరిపిన అనంతరం కారియోలాక్ట్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసిందన్నారు. మెలిపాక జగన్నాథపురంలో 28 మంది పాడి రైతులకు చెందిన 53 ఆవులకు ప్రతిరోజూ ఈ ఎంజైములను నీటిలో కలిపి ఇచ్చిన తరువాత పాల ఉత్పత్తి, వెన్న శాతం పెరిగినట్టు గుర్తించామాని డాక్టర్ రవిచంద్ర చెప్పారు.

### పాలదిగుబడి, వెన్న శాతం పెరిగాయి

**భీముని చలపతిరావు, రైతు, ఎంజేపురం**



నేను వ్యవసాయంతోపాటు ఆవుల పెంపకం కూడా చేస్తున్నాను. నా వద్ద కోలార్ జాతి నాలుగు ఆవులు వున్నాయి. పది రోజుల క్రితం కారియోలాక్ట్ అనే పొడిని ఉచితంగా పంపిణీ చేశారు. దీనిని నీటిలో కలిపి పశువులకు పెట్టిన తరువాత సత్ఫలితాలు కనిపించాయి. ఇది వాడకముందు పూటకు ఎనిమిది లీటర్ల పాలిచ్చే ఆవు, ఇది వాడిన తర్వాత తొమ్మిది నుంచి తొమ్మిదిన్నర లీటర్ల వరకు పాలిస్తున్నది. వెన్న శాతం కూడా పెరిగింది.

### ఆదాయం పెంపునకు కారియోలాక్ట్ దోహదం

**దోసూరు అప్పారావు, రైతు, ఎంజేపురం**



కారియోలాక్ట్ వాడడం ప్రారంభించిన తర్వాత మూడు రోజుల వరకు పాల దిగుబడిలో ఎటువంటి తేడా కనిపించలేదు. కానీ ఈ తర్వాత పాల ఉత్పత్తి పెరిగింది. నాకున్న మూడు ఆవులు రోజుకి 20 లీటర్ల పాలు ఇచ్చేవి. కారియోలాక్ట్ వాడిన తరువాత 25 లీటర్ల వరకు ఇస్తున్నాయి. వెన్న శాతం కూడా పెరిగింది. దీంతో ఆదాయం పెరిగింది.

### కారియోలాక్ట్‌ను రాయితీపై సరఫరా చేయాలి

**శేనాపతి గౌరీ భీమశంకరరావు, డైరెక్టర్, విశాఖ డెయిరీ**



ఎంజేపురంలో 28 మంది రైతులకు చెందిన 53 ఆవులకు కొద్ది రోజుల నుంచి కారియోలాక్ట్ ఇస్తున్నాం. దీనివల్ల పాల దిగుబడి, వెన్న శాతం పెరగడంతో మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యంగా వెన్నశాతం బాగా పెరిగింది. విశాఖ డెయిరీ రైతులకు రాయితీపై ఇస్తే ఎంతో మేలు జరుగుతుంది.

### పశువులకు ధన్వంతరి.... కారియోలాక్ట్

**బెజవాడ నాని, టెక్నీషియన్, విశాఖ డెయిరీ**



కారియోలాక్ట్ పశువులకు ధన్వంతరి వంటిది. దీనిని వాడిన పశువులను ప్రతి రోజూ పరీక్షించాం. తొలుత పశువుకి సైడ్ ఎఫెక్ట్స్ ఏమైనా వస్తాయేమోనని భయపడ్డాం. మూడు రోజుల వరకు పశువులో ఎటువంటి మార్పులేదు. తర్వాత పశువు ఆరోగ్యంలో మార్పువచ్చి పాలదిగుబడి పెరిగింది. ఆవుల్లో వెన్న శాతం మూడు నుంచి 4.5కి పెరిగింది. కారియోలాక్ట్ పాడి రైతులకు అన్నపూర్ణ వంటిది.